REG.No.M.2185 REG-No.N4!

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు - దక్కను

103146

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర ఆశ్వీజ బ॥౧౧ శనివారము 18—10—30 { సంచిక ౪౪

ఏజెంట్లు కావలయును

మా పత్రికకు చందాదారులను కూర్చుటకు దిగువ స్థలములలో ఏజెంట్లు కావలయును:—

౧. సికింద్రాబాదు, ౨. జనగామ, ౩. వరంగల్లు, ౪. మహబూబాబాదు ౫. ఖమ్మం, ౬. వికారాబాదు, ౭ మహబూబునగరు ౮. నిజామాబాదు, ౯. బెజవాడ. ౧౦ కరీంనగరము, ౧౧ నాందేడు, ౧౨. గుల్బర్గా, ౧౩. సూర్యాపేట, ౧౪. మిర్యాలగూడెము, ౧౫. దేవరకొండ, ౧౬. ఆసిఫాబాదు

వివరములకై దిగువవారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
త్రూపుబజారు హైదరాబాద్ దక్కన్.

ఉచితము

బియ్యము, నూనె, పిండి

మిల్లులకు ఉచితముగా



ఉచితము

ఆలోచన

ఎస్టిమేట్లు చెప్పబడును

దిగువ వారిని విచారించుడు:—

Patny & Co

James Street, Secunderabad.
Branch sadar Bazar, Parbhani.

పాట్నీ అండుకో
యంత్రసామానులు, పంపుసెట్లు సప్లయర్లు
జేమ్సువీధి, సికింద్రాబాదు.
బ్రాంచి సదర్ బాజారు పర్భిని.

గోలకొండ ముద్రాక్షరశాల

పలురకముల అచ్చుపనులు బ్లాకు ప్రింటింగు

రూలింగు బైండింగు

గ్రంథములు	ఫారములు
రసీదుబుక్కులు	నోటీసులు శుభపత్రికలు
మోటారు టికెట్లు	లెటరు హెడ్సు
సినిమా టికెట్లు	విజిటింగ్ కార్డులు
నమూనా ఫారములు	ప్రామిసరీనోట్లు

తెనుగు ఇంగ్లీషు

అందమగు క్రొత్తటైపుతో సిద్ధము చేయబడును. అచ్చుతప్పులు లేకుండా సరిచూచి నియమిత కాలమునకు తయారుచేసి యిచ్చెదము. ముఖ్యముగా జిల్లాల ఆర్డరులు శ్రద్ధతో చేయబడును. సరసమైనధరలు.

మేనేజరు
గోలకొండ పవర్ ప్రెస్
తూప్రుబజారు హైద్రాబాదు

కలరా కలరా
నలువైపుల కలరా వ్యాపించినది, కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో నెట్లు పోటీ చేయుచున్నదో చూడుడు

పద్మజీ ప్రిస్టంజీ ముఖ్తారులగు రహీంఖాన్ సా॥ మాకిట్లు వ్రాయుచున్నారు:—

అబ్దుల్ కరీం సా॥ వర్తకులకును. భూసాన్ కంపెని క్లర్కులగు సోహాబు గారికిని అత్యంత నాకరునకు కలరా సోకెను వీరు తమ ప్రాణములపై ఆశవదలుకొనిరి కాని కరామతుల్లా హుసేన్ సా॥ వర్తకులు మున్నగువారు ఔషధమును క్రమముగ నుపయోగించిరి అందుచే వారు ఆరోగ్యమును బొందిరి

దీనినిబట్టి మేము విన్నవించునదేమన అంటువ్యాధులగు కలరా ప్లేగు సంభవించినపుడు జిందాతిలస్మాత్ యొక్క ఒక చుక్క మొదలుకొని అయిదుచుక్కలవరకు వారివారి వయస్సునుబట్టి త్రాగినను ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపుచున్నాము

టెలిఫోన్ ౬౦౨

కార్ఖాన జిందా తిలస్మాత్

Zinda Tilasmath

కాచీగూడ, హైద్రాబాదు (దక్కన్)

స్థాపితము 1923

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు	బ్రాంచి
మచిలీపట్టణము	కాకినాడ

హైదరాబాదు బ్రాంచి రెసిడెన్సీ రోడ్డులో

తెరువబడినది

అన్ని విధములైన బ్యాంకు వ్యాపారములు జరుపబడును

డి. ఎన్. శాస్త్రి, ఎమ్. ఏ.	ఎస్. ఎమ్. ఎస్. విజయం,
సెక్రెటరీ	ఏజెంటు.

మీ ప్రాంతములో

ప్లేగుజాడ్యము

ప్రబలినట్లు

యేమాత్రపు

సూచన లగుపడినను

వెంటనే

వైద్యరత్న

పండిత డి. గోపాలాచార్యులవారి

సుప్రసిద్ధ

మహామారి నివారకౌషధములగు

హైమాది పానకము

(రిజిష్టర్డు)

శతధౌతఘృతము

అను ఔషధముల దగ్గరుంచు కొనుట శ్రేష్ఠము ఈ ఔషధములు ముప్పదిరెండు సంవత్సరములనుండి భారత దేశము నందన్ని ప్రాంతములందును ఉపయోగింపబడు చుండుటే గాక కొలాంబో జిల్లా బోర్డులకును, మ్యునిసిపాలిటీలకును, పారిశుద్ధ్య శాఖవారికి నివే శరణ్యముగు చున్నవి. వ్యాధి ఎంత తీవ్రదశయందున్నను యీ మందులు వెంటనే జబ్బు పోనగును. ప్లేగు ప్రబలు వరకును వెంటనే ఒక్క సెట్టు దగ్గరుంచు కొనుట యుక్తము

సెట్టు 1 కి రు 1-2-0 మాత్రమే.

ఆయుర్వేదాశ్రమము

151, గోవిందప్ప నాయకవీధి

తపాల పెట్టె 287, మదరాసు.

తంతివిలాసము:— ,,పండిట్'' మదరాసు

ఏజంటు:—

ది రామకృష్ణా స్టోర్సు

మార్కెటువీధి సికింద్రాబాదు

రాత్రింబగలు మోటారు టాక్సీలు లభించును.

కరీం మోటారు టాక్సి

కు. న. నిజామాబాదు హైద్రాబాదు క్లైమార్కోడు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు:—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు:— హైదరాబాదు, సికింద్రాబాదు

కర్రెంటు డిపాజిట్స్:— లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీరొక్కముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగుబ్యాంకు డిపాజిట్స్:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ రొక్కముల యందునుఉండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు ౩½ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం॥కు నూటికి ౪ రూ॥ వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సుడ్ డిపాజిట్స్:—

నిలువ పెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచుకొనదలచినను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును.

లోన్సు ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్లు:

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును

స్టర్లింగ్ డ్రాఫ్ట్స్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్స్, నేరుగా హైదరాబాదు నుండి యివ్వబడును. చేయబడును.

బంగారు కడ్డీలు: 10 తులములు లేక 5 తులముల బరువు కలవియు వర్తకదారులు గారిమింటుముద్రలు గలవి అమ్మబడును

సేఫ్ డిపాజిటు: ముద్రవేసిన పంపిన సైకమును జమానతులును జాగ్రత్తగానుంచుటకొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ప్రతి విధమైన బ్యాంకు కార్యము జరుపబడును.

ఆయుర్వేద ఔషధములు ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందు సుప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద ఫార్మసీల శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింపబడును.

రోగ వివరములు వ్రాసిపంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు ఆర్థరు ఎం. డి. వి. గారి సలహా ప్రకారము మందులు పంపుదుము.

వివరములకై జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో


౧౯౭౩ మార్కెటు రోడ్డు హైదరాబాదు (దక్కన్.)

దక్కన్ ఫినాయిల్ (రిజిస్టరు)

ఇది దేశీయపరిశ్రమలలో ప్రథమ పేరెన్నికగన్న ఫినాయిలు, దీని లాభములను గమనించి విశ్వాసపాత్రులగు డాక్టరులు, వైద్యులును, ఉన్నతాధికారులును, దేశవిదేశ ప్రముఖులును, సర్టిఫికెట్లనొసంగియున్నారు. బెంగుళూరు ప్రదర్శనమున స్వర్ణపతకము బహుమానముగ నొసగబడినది. ఈ నూనెయొక్క ఉపయోగాభివృద్ధిగాంచి ఎందరో దీనిని చేయుటకు ప్రయత్నించిరి. ఇంకను చేయుచున్నారు. కనుక మానూనె కొనునప్పుడు నకిలీ నూనెలనుండి జాగ్రత్త పడుటకు ,,దక్కన్ ఫినాయిల్'' పేరు, ఇరువురు స్త్రీల చిత్రముల వస్త్రములతో కూర్చుండియున్న పటముగల ట్రేడ్ మార్కును, పరిశీలించవలయును. నాణ్యమునందు పెద్ద సీసాలకు బుడ్లుగాక గరిటలుగ లభించును

మేనేజరు దక్కన్ ఫినాయిల్ కంపెనీ

పురానాహవేలీ వెనుక హైదరాబాదు.



మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫోటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్గీకర్ గౌలీగూడెం పుత్లిబావి హైదరాబాదు

దాసబోధ

చిత్రపటాలంకృతము 830 పుటలు

శ్రీ శివాజీ చక్రవర్తికొఱకు ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్రగ్రంథమునకిది తెలుగు వచనము. శ్రీ శివాజీ నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్మను దర్శించు రీతి, మోక్షము, మున్నగు సర్వాంశములు గలవు. రానడే, గాంధీ, తిలకు మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము. మానవ జీవితము నకీగ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాక రు 4—8—0 లు మాత్రమే. కొలది ప్రతులే కలవు. వలయువారు. కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషము గ నుండవలెనని కోరి కొను చుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే పరమ ఆరోగ్యముగా నుండవలెను. అట్టి ఆరోగ్యమునకై

ఆతంకనిగ్రహ మాత్రలు

వాడుడు. వేనవేలు ప్రజలుమీద సౌఖ్యము ననుభవించు చున్నారు. ఒకసారి వాడిచూచినగాని మీకు బోధపడదు. ౩౦ మాత్రలుగల డబ్బీ ౧ కి ౧—౦—౦ వివరములకు ఉచితముగా పంపబడు మా పుస్తకమును చూడుడు

వలయువారు:—

ఆతంక నిగ్రహ ఫార్మసీ

శాఖ: బ్రాడ్వే మద్రాసు,

ఏజంటు:—N. పద్మనాభం.

సుల్తాన్బజారు కోఠి హైదరాబాదు.

ఆంధ్ర బుక్కు డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా	రూ	౧౨—౦—౦
,, అర్ధ సం॥ చందా ౬—౮—౦ నెలచందా	రూ	౧—౦—౦
ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా	రూ	౪—౦—౦
భారతి సచిత్రమాస పత్రిక సం॥ చందా		౬—౦—౦
హిందూలా (ధర్మశాస్త్రము)	రూ	౩—౦—౦
తిరగబడిన పెండ్లి నవల	రూ	౧—౦—౦
ఆత్మకథ మహాత్మాగాంధిగారి జీవితము		౧—౦—౦
ఆంధ్ర భగవద్గీత శ్రీ సోమనాథరావుగారి కృతము		౧—౩—౦

మావద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను వి. పి. గా తెప్పించుకొనువారు సగము సొమ్ము ముందుగ మనియార్డరుద్వారా పంపించవలయును పుస్తకముల కొరకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయనిచో జవాబు వ్రాయబడదు.

నా గాలింకరవర్మ అండుకో

౬౬౯ రెసిడెన్సి, పెద్దగడియారం చౌరస్తా దగ్గర

హైదరాబాదు (దక్కన్)

పుష్పతార ఫినాయిల్

క్రొవ్వుగాని పొటుక్రిములకు నష్టము ఇందు కలిగించు ఇతరవస్తువులుగాని ఏమాత్రము కలియలేదు. ఇది సెగడలకు బలము కలిగించును గనుక ముదుటతో పనిచేయువారలకు చాలామంచిది ఈ గుణములు కలిగియు సువాసనయందు నిరుపమానమై యున్నది. సీసా ౧ కి రూ ౧

ఓటో పుష్పతార

మంచి మల్లెపువ్వుల సువాసన గలది వెల సగము ఔన్సు ౦—౧—౦ పావుఔన్సు రు ౧—౦—౦ ఒక డ్రాము అ. ౧౦ మువ్వాపు డ్రాములు, ౫

BHAGWAN & Co
Perfumers Guljar House
Hyderabad Dn.

కావలయును.

ఇంగ్లీషు, ఉరుదూ, బాగుగా తెలిసిన గుమస్తా యును, కాంపౌండరును (పురుషుడుగాని, స్త్రీగాని, కావలయును. ౩౦ రూపాయలు మొదలు ౯౦ రు॥ వరకు వారియొక్క అర్హతలనుబట్టి వేతనమివ్వబడును. దరఖాస్తుదార్లు వారియొక్క పాఠశాల, మరియు ఇతరయోగ్యతా పత్రములతో దరఖాస్తులను, కావలసినవేతనములను యీ దిగువ చిరునామాకు పంపుకొనవలెను.

హార్డీఅండుకో, కంటివైద్యశాల

సికింద్రాబాదు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు:—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు — హైదరాబాద, సికింద్రాబాద

కర్రెంటు డిపాజిట్స్:—లెక్కలు కల్దారు, హాలిరూపాయలలోను హాలిరొక్కములయందును ప్రారంభింపబడి యున్నవి. [illegible] మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నామములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్స్:—

లెక్కలు [illegible] రూపాయలయందును [illegible] రొక్కములయందునుండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు [illegible] మాత్రములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం నకు నూటికి [illegible] రూ॥ వడ్డీ. ఎవరైనా రెండు నామముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

[illegible]

నిలువ చెల్లుబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాల[illegible] నైనను నుంచునట్టివైన[illegible] ను ఉంచుకొ[illegible] ఇవి రెండు విధములు నామముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు [illegible] సనవచ్చును.

లోన్సు [illegible]

[illegible] అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును.

[illegible] హైదరాబాద నుండి [illegible]

[illegible] అమ్మబడును

[illegible]

సుశేద దౌషధములు ఖచ్చితమైన ధరలు

[illegible] ఆయుర్వేద ఫార్మసీల శాస్త్రీయ ఔషధములు [illegible] ధరలకు విక్రయింపబడును.

రోగ వివరములు [illegible] ఆయుర్వేదరత్న డాక్టరు [illegible] ఎం. డి. [illegible] మందులు పంపబడును.

[illegible] ఔషధములకై [illegible]

బి. ఎస్. శెట్టి అండుకో

[illegible] హైదరాబాదు (దక్కన్.)

దక్కన్ హెయిర్ ఆయిల్ (రిజిష్టర్డు)

[illegible]

మేనేజరు దక్కన్ హేర్ ఆయిల్ కంపెనీ
పురానాహవేలీ వెనక హైదరాబాదు.



మా వద్ద హార్మోనియములు క్యామిరాలు గడియారములు, గ్రామఫోనులు, రిస్టువాచీలు, తదితర [illegible], ఫొటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

[illegible] పిసల్‌గేకర్ గౌలిగూడెం పుత్లిబౌలి హైదరాబాదు

దాసబోధ

చిత్రాలంకృతము 83' పుటలు

శ్రీ శివాజీ చక్రవర్తికి ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము శ్రీ [illegible] పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, [illegible], లోకజ్ఞానము, పరమాత్మని దర్శించు రీతి, మోక్షము, మున్నగు సపూర్ణాంశములు గల [illegible] గాంధీ, తిలకు మున్నగు మహాత్ములు పఠించిన గ్రంథరాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాక రు 4—8—0 లు మాత్రమే. [illegible] లవి వి.పి.తో [illegible] పంపబడును. కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

విచిత్రగ్రంథము చిత్రగ్రంథముగాదు
మనశ్శక్తి అను

ఈ మహాగ్రంథములో, రూపాయలను మూచినంతమాత్రమున నెరచరమని [illegible] చేయుట. దొంగలచే దొంగిలించబడిపోయిన వస్తువులు [illegible] దొంగిలించుకపోయినవారని కూర్చున్న చోటనుండియే చెప్పి పోయిన వస్తువులను వెంటనే తెప్పించియిచ్చుట, [illegible] అను ఒక కాగితముపై కొన్ని ప్రశ్నలను వ్రాసి ఆ కాగితమును నొక కవరుయందుంచి [illegible] కవరులోని ప్రశ్నలకు జవాబిచ్చుట, ఇంటియందుగాక, [illegible] ఆటవస్తువులగ ఆడించుట, చీట్లపేక ఆటయందు [illegible] మూయకుండగనే తెలుసుకొనుట, పాముకాటు తేలుకాటు విషమెక్కకుండునట్లు చేయుట, మంత్రౌషధంబులు సేవింపక [illegible] సర్వవ్యాధులు క్షణములో కుదుర్చుట, భూతవైద్యము, వశీకరణ, దివ్యదృష్టి అపూర్వశక్తి, [illegible] లయినవిగలవు. వెల రు. [illegible] లు మాత్రమే పోస్టు ఖర్చులు రు. 0-5-0 లు

నోటు.— [illegible] 3-0-0 లు మనియార్డరుద్వారా బంపిన, రిజిష్టరుపార్సిలు ద్వారా బంపుదుము. వి. పి. గా కోరిన రు॥ 4-8-0 లు అగును

గమనింపు — 2 గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారు రు॥ 5-8-0 లు [illegible] మనియార్డరుద్వారా పంపిన రిజిష్టరు పార్సలుద్వారా గ్రంథములు పంపబడును

ప్రొఫెసర్, పి. ఎస్. నాయుడు,
పెదగొట్టిపాడు గ్రామం, ప్రత్తిపాడు పోష్టు,
వయా గుంటూరు (గుంటూరుజిల్లా)
Prof P S. NAIDU,
Peddaqottpiadu, Villags,
Pratt[illegible]padu, P. O, (Via) Guntur,
Guntur Dt,

మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరుకొను చుండును నిజముగా సౌఖ్యము పొందవలెనంటే మనకు ఆరోగ్యముగా నుండవలెను అట్టి ఆరోగ్యమునకై

అతంక నిగ్రహ మాత్రలు

వాడుడు. నేనవేలు ప్రజలు [illegible] సౌఖ్యము నమభవించు చున్నారు. ఒక వారము వాడిచూచిన గాని మీకు బోధపడదు. [illegible] మాత్రలుగలసీసా, [illegible] వివరములకై [illegible] పుస్తకమును [illegible]

[illegible]

ఆతంక నిగ్రహ ఫార్మసీ
[illegible]
[illegible]
[illegible]

ఆంధ్రా బుక్కు డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా రూ [illegible] ౦
,, అర సం॥ చందా [illegible] రూ [illegible] ౦
ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా రూ [illegible] ౦
[illegible] స॥ చందా ౨ [illegible] ౦
హిందూలా (ధర్మశాస్త్రము) రూ ౨ [illegible] ౦
[illegible] రూ [illegible] ౦
ఆత్మకథ మహాత్మాగాంధిగారి జీవితము ౧ ౦ ౦
ఆంధ్ర [illegible] సోమనాథరావుగారి కృతము ౧ ౩ ౦

మావద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను వి. పి. గా తెప్పించుకొనువారు సగము [illegible] ముందుగ మనియార్డరుద్వారా పంపవలయును పుస్తకముల కొరకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయవలెను. [illegible] జవాబు వ్రాయబడదు,

నా గాడికొండకిరణ్మయి అండు కో.
[illegible] కోఠీ, [illegible]
హైదరాబాదు (దక్కన్).

సూచన

మా కంపాజిటరులందరు స్లైగుటీకాలు తీయించుకొనినందున కార్యాలయమునకు సెలవొసగుటచే (౪) పేజీల పత్రిక ప్రకటింపబడినది. పాఠక మహాశయులు క్షమింప ప్రార్థితులు.

సంపాదకుడు.

గోలకొండపత్రిక

ప్రమాదూతనామ సం॥ కార్తీక శు॥ ౪

శనివారము

దీపావళి

హైదరాబాదు నగరమున దీపావళి పండుగ మంగళవారమునాడు జరిగినది. ఈ సంవత్సర మేలకో బాగుగ జరుగలేదు. నగరమునందలి హిందువుల అన్ని దుకాణములయందును దీపములు వెలిగించబడినవి. ప్రస్తుతము రోడ్లు బాగుచేయుచున్నందున అట్టిస్థలములలో దుకాణములు లేనందున పాడుబడినట్లు గన్పట్టుచుండెను.

ఆబిదుషాపువద్ద ౧౦ దుకాణములలో దీపములు వెలిగించబడెను. వానిలో చూడదగినవి రఘునాథమల్ బ్యాంకు. వీరివద్దకు అధికారులును, ధనవంతులును చాలమంది వచ్చి వీరి యాతిథ్యమును స్వీకరించిరి. అపరవామనులగు ఓబలరావుగారు తమ హాస్య ప్రసంగములచే అతిథులను ఆనందములో ముంచివేసిరి.

అటనుండి బయలుదేరి రెసిడెన్సివైపునకు వచ్చి నర్సింగ్జీ కోఠీపైనను, దానిప్రక్క భవనముపైనను బాగుగ విద్యుద్దీపము లమర్చబడి యుండెను. ఇంకను పైన ఘాసుమల్ సేటుగారి భవనముపైనను బాగుగ దీపములు వెలిగించబడియుండెను. ఇచట కూడ అనేకమంది అతిథులు కూడియుండిరి. ఇసామియా బజారులో హిందూవర్తకుల దుకాణములన్నియు ఒకేచోట నుండుటచే దీపములు సాధారణముగ నేయున్నను బాగుగ గన్పట్టుచుండెను.

అటనుండి బయలుదేరి నగరము లోపలికిపోవ త్రోవపట్టిన ప్రతివానికి చమన్ వద్ద చంద్రకాంత లెన్స్‌పై అమర్చిన దీపములు దృగ్గోచరమగును. అక్కడినుండి క్రొత్త వారధి, ద్వారముమట్టుకు అచటచట కొన్ని దుకాణములపై మాత్రమే దీపములుగలవు. హైదరాబాదు నగరములో యీ సంవత్సరము అందరు వర్తకులకన్న సూరజకరణ్ రండీరాంగారు బాగ పలురంగుల విద్యుద్దీపముల నమర్చిరి. వీరుకూడ ధనవంతులకును, అధికారులకును, అతిథ్యమొసగిరి. కొద్దిగ దూరమున పోలీసుస్టేషన్ వద్ద బసంతీలాలు, సూరజమల్ గార్లుకూడ బాగుగ దీపముల వెలిగించిరి. అచట గానముజరుగుచుండుటచే అనేకజనులు గుమిగూడిరి. అది దాటినపిమ్మట షా కాషాజా మట్టుకు ఒకటే చీకటి. షా కాషాజా చావిడినాకవద్ద మార్వాడీ వర్తకులు, ముఖ్యముగ వెండి బంగారు నగలవర్తకులు తమ పూర్వపద్ధతిపై మట్టి దీపములను పెట్టిరి. చౌకునందు మార్వాడీ వ్యాపారుల దుకాణములు ఒకే లైనులో యిరుప్రక్కల నుండుటచే అచట దీపములు చూడదగినవిగా నుండెను.

మూసీనది దాటిన పిమ్మట నగరముయొక్క పశ్చిమవైపు అనగా బేగంబజారు సిద్దిఅంబరుబజారులలో ఆంధ్రవర్తకులును, ఇతరులును కొద్దికొలది దీపముల వెలిగించిరి.

మొత్తముపైన ఈ సంవత్సరము దీపములు బాగుగ వెలిగింపబడలేదు. దీనికి కాంగ్రెసువారి సందేశమే కారణమో, లేక చాదర్ఘాటు మున్నగు స్థలములయందు గాలివాన సంచారము వ్రేలి జననష్టమగుటయే కారణమో తెలియదు.

ఈసంవత్సరమొక చిత్రము జరిగినది. దీపావళిరోజునమన విద్యుచ్ఛక్తిశాఖవారు ప్రతినిత్యమువలె రాత్రి ౧౧ గంటలకు దీపముల మలిపిరి. రాత్రి ౧-౧౫ సమయమున ౯-౧౦ నిమిషములు నగరమందలి దీపములు మలిగిపోయెను. నగరమునందలి అన్నిరోడ్లపైనను రాత్రి ౧ గంటవరకు జనసమ్మర్దము తగ్గలేదు. పోలీసువారు డ్యూటీపైన వుండిరి. అయినను యీరోడ్లపైనను దీపములు వెలిగించియుంచకుండుట యెట్టి పద్ధతియో మాకు తెలియదు. మాకు తెలిసినంతవరకు మన విద్యుచ్ఛక్తిశాఖవారు షబ్ బరాతు మున్నగు కొన్ని పండుగలలో తెల్లవార్లు దీపములు వెలిగించెదరు. రంజాను పండుగలోకూడ మూడుగంటలవరకు, దీపములుపెట్టియుంచెదరు. అట్టిచో యీ బాద్షాహీ (సంస్థానములో) అధిక సంఖ్యాకులగు హిందువుల ముఖ్యపండుగ రోజున దీపములు నుంచకుండుట కారణమేమి! పైన సూచించిన పండుగలలో యెవరోకొందరు తప్ప రోడ్లపై తిరిగెడువారు లేకున్నను, దీపములు నుంచబడును. కాని వేలకొలది జనులు తిరుగునాడు దీపము లుంచకూడదా! దీపావళిరోజున రోడ్లపైనున్న రాళ్లవలన యెందరికి దెబ్బలు తగిలినవో యెవరికెరుక? యెందరు సైకిళ్లపై నెక్కువారు నడచిపోవువారికి దెబ్బలు తగిలించిరో యెవరికెరుక? దీపములు జూడవచ్చిన స్త్రీలలో యెందరిపై హేయమగు చర్యలు తటస్థించుటలు జరిగిరో యెవరికెరుక? హా! నాటిరాత్రి అంధకారములో తిరిగినవారికే తెలియును కాని ఇతరులకు గోచరముకాదు. దీపములేనందున పండుగరోజున పరుషవాక్యములు పలుకనివారు లేకుండెను.

దీపములు లేకున్నను పోలీసువారు మాత్రము తమ విధ్యుక్తధర్మమును నెరవేర్చిరి. వారు రాత్రి ౧ గంట మట్టుకు అన్నిరోడ్లపై నిలుచుండిరి. మదద్గారులగు ఎస్. ఎన్. రెడ్డిగారు అఫ్జల్‌గంజు మోటారుస్టాండువద్ద చౌరాస్తావద్ద నిలుచుండిరి. కొత్వాలు బహాదురుకూడ నగరమంతయు దౌరాచేసిరి. మహారాజా బహాదురు ముందర రెండు గుఱ్ఱపు రౌతులు నడుచుచుండ మోటారులోనెక్కి నగరమందలి ముఖ్యవీధులలో దీపములను జూచివచ్చిరి. విద్యుచ్ఛక్తిశాఖవారు దీపముల విషయమున ముందు గమనించెదరుగాక!

మహర్షిదయానంద సరస్వతి స్మారకోత్సవము

మంగళవారమునాడు రెసిడెన్సిబజారులోని ఆర్యసమాజమందిరమున సాయంత్రము ౫-౩౦ గంటలనుండి దయానందుని స్మారకోత్సవము ప్రారంభమయ్యెను. ప్రథమమున సమాజ పురోహితులు ఆరగంటవరకు భగవత్ప్రార్థన, దయానందమహర్షి జననము, విద్యాభ్యాసము, వారు చేసిన పనులనుగూర్చి గీతరూపకముగ పఠించిరి. పిమ్మట సమాజ కార్యదర్శులగు చందూలాల్ గారు ఆర్యసమాజము దినదినాభివృద్ధిగాంచుచున్నదనియు, ఈ ఆర్యసమాజమువారు ౧౧ కన్యా శాలలను, ౧౧౧౦ విధ్యప్రాథమిక మాధమిక పాఠశాలలు స్థాపింపబడియున్నవనియు, ఇందు మూడున్నరలక్షల బాలబాలికలు విద్యనభ్యసించుచున్నారనియు ఇట్టి యుచ్చస్థితికి సమాజస్థాపకుడగు మహర్షి దయానందుడే కారకుడనియు ఈ మహర్షి దీపావళిదినముననే కీర్తిశేషులగుటచే ఇట్టివిరి స్మారకోత్సవము సభజరుపుట మన ముఖ్యవిధియనియు, ౧౦ సభ సమావేశపరుపబడినదనియు ఈ సభకు పండిత కేశవరావుగారు అధ్యక్షులుగనుండుటకు కోరుచున్నామని యను నుడివిరి. దీనిని చంద్రభానుగారు బలపరచిరి. అధ్యక్షులు అధ్యక్షపీఠము నలంకరించెను. తరువాత చంద్రభానుగారు దయానందుని జీవితవిశేషములను తెలుపుచు ఈ రోజే మహర్షి దయానందసరస్వతిగారు మరణించిరనియు వీరేగాక సింకందరాబాదు స్థాపకులు అనగా జైనమతకర్తయగు మహావీరుడును బౌద్ధమతకర్తయగు బుద్ధుడును ఈనాడే మరణించిరనియు దయానందసరస్వతియొక మహావ్యక్తియనియు ప్రపంచమున వైదిక ధర్మమును ముందుకు పౌర్వసాస్త్రములుండెననియు ఇందలి విశేషములన్నియు దయానందుని యొక్కదినముననే తెలిసెనియు బుద్ధుడును దయానందసరస్వతియును ఏకగుణములుగల వారేయని యు ఏసు తన మతవ్యాపకమునకై ఎన్నికష్టములు సహించెనో దయానందుడుగూడ నన్నికష్టముల ననుభవించెనని యు మహామహులు ఏకస్వరమున నతని వెంట యుండుటను సంతసింతుమనియు ఆర్యసమాజముగూడ నీ విధానము పైననే పోవుచున్నదనియు ఆర్యసమాజ మొకవిధమగు ప్రజాస్వామ్య అంతరంగిక ప్రపంచమనియు ఇది యొకరి యధికారమునందుండదని యనియు ఎన్నికలపైననే ప్రభుత్వము నడుచుననియు శ్యామ్‌లాల్ మహాత్ముని గారి నిరాడంబరజీవితము శకలెరుకను దయానందుని నిరాడంబరజీవితము స్తోత్రముమనియు పిమ్మట సరస్వతీగారి భక్తి మెచ్చతగినదనియు దయానందసరస్వతియందుగూడ శౌర్యము గురుభక్తియు నుండెననియు నుడివి కొన్ని గీతములను పాడిరి.

పిమ్మట గయాప్రసాదు శ్యామ్‌రాజ్ కృష్ణారావుగారు దయానందుని జీవితవిశేషము లను క్లుప్తముగా చెప్పిరి. చందూలాల్ గారును దయానందసరస్వతిగారి భక్తివిశేషములను వర్ణించిరి. పండిత కేశవరావుగారి ఉపసంహారోపన్యాసము జరిగెను. వారు తమతో పలువురు ఒక మూషికము వలన దయానందుని భావములందు మార్పుకలిగెనని వర్ణించుచుండిరి యని దానికి తా మేదో ప్రత్యుత్తరమిచ్చుచుంటిమనియు తాము సిద్ధాంతముగ, పిమ్మట ఆనటి వేదాంతులగు మహాత్ముని స్వీయచరిత్రచదువుట తటస్థించెననియు అందు వారుగారి భావములందు మార్పు చెందుటవిషయము దయానందసరస్వతి భావములందు మార్పు చెందినవిధము ఒకటే యని కనుగొంటిమనియు నుడివిరి.

తరువాత దత్తాత్రేయగారను విద్యార్థి దయానందుని స్తోత్రము నొక గీతరూపకముగా పాడిరి. ౯-౩౦ గంటలకు సభ ముగిసెను.

(ఎచ్ ఎక్)

అభినందన సభ

సోమవారము సాయంకాలము ౫-౩౦ గంటలకు గౌలీగూడెమున వివేకవర్ధనీ థియేటర్ నందు పండిత గోపాల్‌రావుగారు శాసనసభకు ప్రతినిధులుగా యెన్నుకోబడుటచే సనాతనధర్మ సంస్థపక్షమున వారి గౌరవార్థమొక సభ జరిగెను. ఈసంస్థ కార్యదర్శులగు రామచంద్రరావుగారి ఉపపాదన పలువరు, గణపతిరావుగారు బలపరచుటచేతను ధర్మవీర వామన్ రామచంద్రనాయకు జాగీర్దారుగారు అధ్యక్షత వహించిరి. ప్రారంభోపన్యాసమొసగుచు పండిత గోపాలరావుగారు ప్రతినిధులుగా నెన్నుకోబడుట సంతోషప్రదమనియు, వీరిదివరకు గుల్బర్గాలో ప్రజోపయోగమునకై యొనర్చిన ఘనకార్యములు ప్రశంసార్హములనియు ఇట్టి వీరికి ఆసనం సమర్పణ యావశ్యకమనియు, అభినందనపత్రము ప్రకటించగా చదువువరు సెలవిచ్చిరి తమ తరపున కూడ శ్రీ గోపాలరావుగారికి సన్మానపత్రము చదువుచు పరమేశ్వరుని కృపచే నిట్టి అభినందనపత్రమర్పించు భాగ్యము లభించినదనియు గోపాలరావుగారు తమ ౧౮ వ ఏటనే న్యాయవాదవృత్తి నవలంబించిరనియు వీరివలననే గుల్బర్గాలోని నూతనవిద్యాలయము ప్రవర్ధమానపరచబడెననియు హ్యాపారాఫ్రిష్ఠిగూర్చి సరస్వతీగ్రంథశాల స్థాపించిరనియు ఈసంస్థానములోని హిందువులలో ప్రకృతము గల సనాతనధర్మపరాయణులు గలరనియు వీరును ధర్మపరాయణులేయనియు హిందూధర్మమును గాపాడుటయే ప్రతినిధుల ధర్మమనియు వీరికి పరమేశ్వరుడాయురారోగ్యములొసంగు గాతయనియు సెలవిచ్చిరి.

తరువాత దీనికి ప్రత్యుత్తరమొసగుచు పండిత గోపాలరావుగారు సంతోషాభివ్యక్తము తాము తప్పక కాపాడెదమనియు స్వాగతపత్రమునందలి విశేషములు నిర్వహించుట స్తోత్రమునకు గాదనియు సెలవిచ్చిరి.

అధ్యక్షుల ఉపసంహార వాక్యములపిదప కార్యదర్శిగారు కృతజ్ఞతను తెలుపుచు గోపాలరావుగారికి స్వాగతపత్రము ఫోటోకట్టించియు పూలమాలయు సమర్పించిరి వామన్ నాయకు కేశవరావుగార్లకు పూలమాలలు వేయబడెను. ౯-౧౦ గంటలకు సభ ముగిసెను

(ఎచ్ ఎక్

అలువాలు పాఠశాలస్థితి

(మాడపాటి హనుమంతరావుగారు)

నేను గతబుధవారమునాడు సాయంత్రము కొందరు మిత్రులతోగూడ అలువాలువెళ్లి అచ్చటి పాఠశాలను చూచుట సంభవించినది.

అలువాలు గ్రామము శ్రీ శ్రీ మహారాజా బహద్దరుగారి జాగీరు ఇదితెహాస్సీలు, జిల్లా, సెషనుకోర్టు ఉన్న స్థలము. శ్రీ శ్రీ మహారాజాగారు తరుచుగా ఇచ్చట నివసించుచుందురు.

ఈ గ్రామములోను సమీపమున నున్న మజ్రాలలోను కలిసి మొత్తము వేయి యిండ్లు కలవు. కనుక జనసంఖ్య దాదాపు ౫ వేలు ఉండవచ్చును. ఇచ్చట సర్కారువారు ఏడాదిక్రిందట ఒక బాలుర పాఠశాల పెట్టించిరి. నెలకు పదిహేను రూపాయల జీతముకల ఒక ఉపాధ్యాయుడు నెలకు ఒక రూపాయి సాదరును మంజూరు అయినది. అనగా నెలకు ౧౬ రూపాయల ఖర్చు. ఈ పాఠశాలకు స్వంత ఇల్లులేదు. కొన్ని మాసముల క్రిందటివరకు ధర్మశాలలో ఉండెను. అప్పుడు ౫౭ బాలురుండిరి. ఒక సర్కారీ ఉద్యోగస్థుడు తన నివాసముకొరకని ఈ ఇల్లు ఖాలీ చేయించెను. అప్పటినుండి దేవాలయములో పాఠశాల ఉన్నది. దీని వలన కొందరు బాలురు దేవాలయములోనికి వచ్చుటకు ఆక్షేపణలు కలిగినందున ఇప్పుడు బాలురసంఖ్య ౪౦ మాత్రమే కలదు. వీరి తరగతులు ౫ ఇన్ఫాంటు తరగతిలో ౧౫ మొదటిదానిలో ౧౧ రెండవదానిలో ౭ మూడవదానిలో ౫ నాల్గవదానిలో ౨ బాలురున్నారు. బాలికలీపాఠశాలలో లేరు. బాలికాపాఠశాలలేదు. ఇంతముఖ్యమయిన గ్రామములో పాఠశాలస్థితి ఇట్లుండుటయు బాలికలకు బడిలేకపోవుటయు శ్రీమహారాజాగారి విద్యాశాఖాధికారియగు శ్రీహనుమంతచారి ఎం. ఏ. బి. ఎల్. గారు శ్రద్ధతో నాలోచింపదగిన విషయము.

గ్రామాధికారి తాతిమ్మయ్యగారును పటేలుగారును గ్రామస్థులును మంచి ఉత్సాహము కలవారుగా కానవచ్చుచున్నారు. తహస్సీలుదారగు శ్రీశివరామారావుగారు మంచి విద్యాభిమానము కలవారు. గ్రామస్థులు చందాలు పోగుచేసి ఒక బాలికాపాఠశాలను స్థాపించుకొనుట ఉచితము. తరువాత ప్రభుత్వమువారు సహాయ ద్రవ్యము ఇచ్చెదరని నమ్మదగియున్నది. ఇన్స్పెక్టరుగా తమను శ్రీ ... గంగాధరరావుగారు మంచి విద్యాభిమానులు. శ్రీ శ్రీ మహారాజాగారు సుప్రసిద్ధులగు విద్యాపోషకులు. వీరి యౌదార్యము భారతవర్షమందంతటను ప్రశంసింపబడుచున్నది. వారి ఆశ్రయమున బాలురపాఠశాలకు గృహమును అత్యవసరము బాలికాపాఠశాలకూడ శీఘ్రమే స్థాపింపబడవలెను. శ్రీ కవిస్మరి ... గారు సుమారు రు. ౫౦౦ల విలువగల ... భూమిని నొసంగియుండుట ప్రశంసనీయము.

పండిత జవహరిలాలుగారి అరెస్టు

పండిత జవహరిలాలుగారు గతశనివారమునాడు అలహాబాదునగరమున ఆనందభవనమువద్ద అరెస్టు చేయబడిరి.

నవయువక సంఘమువారు నూతనముగ సిద్ధపరిచిన కార్యక్రమమునుగురించి జవహరిలాల్ నెహ్రూగారు ఇట్లు తెలిపిరి:— నేను దీనిని ఆమూలాగ్రముగ ఒప్పుకొంటిని. దీనిని కాంగ్రెసుసంఘసభ్యులు చాలమంది ఒప్పుకొనవచ్చును. గిర్నికామగరు సంఘాధ్యక్షులు నాకు లేఖవ్రాసిరి. కాని ఇప్పుడు కాంగ్రెసు కార్యనిర్వాహకసభ సమావేశపరుపజాలనని తెలుపుటకు చింతిల్లుచున్నాను. కార్మికులందరు తమలో మంచి ఏర్పాట్లు గావించుకొని భారతదేశసంపూర్ణ స్వాతంత్ర్యమునకై పోరాడుచున్న కాంగ్రెసుసంఘమునకు వీరు సహాయము చేయవలయును. ఇప్పుడు కాంగ్రెసుయుద్యమమునకు వ్యతిరేకముగ నడుచుట యన ఆంగ్లప్రభుత్వమునకు సహాయమొనర్చి స్వాతంత్ర్యోద్యమమును విచ్ఛిన్నపరచుటయేకాని వేరొండు కాజాలదు. కార్మికులు తమ ఆర్థిక యేర్పాట్లను సక్రమముగ నవలంబించి తమ హక్కులను కోరవలయును.

పోలీసువారి దౌర్జన్యము

బొంబాయియుద్ధసంఘమువారు పండిత జవాహరిలాల్ నెహ్రూగారిని యుద్ధసంఘాధ్యక్షులగు నారీమనుగారిని అభినందించుటకు చౌపాటియందు సభజరుగునని ప్రకటించిరి. ఆసభకు వందమంది పోలీసుభటులును అనేక సార్జెంటులును వచ్చిరి. దాదాపు ౧౫౦౦౦ వేలమంది సభకువచ్చిరి. వలంటీరులు జాతీయగీతములపాడ నారంభించిరి. ఒక సార్జెంటు వేదికపైకి వచ్చి ఈ సభ కాంగ్రెసువారిచే చేయబడుచున్నదాయని ప్రశ్నించెను. అందుకు వలంటీరులు ఔనని బదులు చెప్పిరి. పోలీసువారు ప్రజలను చెల్లాచెదరుకమ్మనుమని ఆజ్ఞాపించిరి. కాని ప్రజలు లక్ష్యము జేయలేదు. ఉపన్యాసము నిచ్చువారిని వేదికపైనుండిలాగి పోలీసువారు తమ వశములో నుంచిరి. ఇదేవిధముగ ఒకరి తరువాత నొకరు ఉపన్యాసవేదికపైనెక్కి యుపన్యాస మారంభించగ పోలీసువారు పట్టుకొనుచుండిరి. సార్జెంటు విసుగుజెంది జాతీయపతాకమును నీడ్చివేసెను. ఒకస్త్రీ అడ్డుపోగ నెట్టివైచెను. సభావేదికను పగులకొట్టి దీపముల స్వాధీనపరుచుకొనిరి. అయినను ఒకరి తరువాత నొకరు యుపన్యాసకులువచ్చినిలుచుచుండిరి. ప్రజలు చెల్లాచెదరై మరల గుమిగూడిరి. ౧౭గురిని పోలీసువారు అరెస్టుచేసి సాయంత్రము ౭ గంటలకు పోలీసువారు పోయిన తరువాత నూతనవేదిక నేర్పరిచి సభ సమావేశపరుచబడెను. కృష్ణాకుమారి కన్యగారును సర్ దేశాయిగారును పట్టుబడినవారిని నభినందించిరి. మరల పోలీసువారువచ్చి లాఠీలతో బాదిరి. ౧౫ గురికి గాయములు తగిలెను.

తిరువాన్కూరు విద్యాభివృద్ధి

తిరువాన్కూరు సంస్థానము వైశాల్యము ౭౬౨౫ చదరపు మైళ్లు. జనసంఖ్య ౪౦౦౬౦౬౨. ఈ సంస్థానముయొక్క ౧౯౨౮ సంవత్సర విద్యాశాఖానివేదికా కాలమున మదరాసు విశ్వవిద్యాలయముతో సంబంధముగల కళాశాలలో ౨౨౦౫ గురు విద్యార్థులుండిరి. గతసంవత్సరముకన్న ౨౫౫ గురు విద్యార్థులు హెచ్చిరి. ఇదేవిధముగ మహిళా కళాశాలయందుకూడ ౭౦మంది విద్యార్థినులు హెచ్చిరి. ఈ సంస్థానమున రెండువిధములైన మాధ్యమిక పాఠశాలలు గలవు. ఒకటి ఇంగ్లీషువి, రెండవది దేశభాషవి. కాని రెండవ విధము పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుచున్నది. నివేదికాకాలమున ౯౭ ఇంగ్లీషు హైస్కూళ్లును, ౧౭౭ ఇంగ్లీషు మిడిల్‌స్కూళ్లును, నుండెను. వీనిలో మొత్తముపైన ౫౦ వేల విద్యార్థులుండిరి. అచ్చటి పద్ధతుల ప్రకారము మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. ఏ. నుండవలసిన అగత్యములేదు.

బాలుర పాఠశాలలయందు బాలికలను కూడ చేర్చుకొనెదరు. నివేదికాకాలమున బాలుర ఇంగ్లీషు పాఠశాలలయందు అయిదువేల బాలికలుండిరి. బాలబాలికల ఆరోగ్యముగూర్చి అన్ని పాఠశాలలయందు పరీక్షచేయబడును. నివేదికాకాలమున ఉపాధ్యాయుల వేతనముగూర్చి కమిటీ జరిగి వారి వేతనములు హెచ్చింపబడినవి. ఈ సంస్థానమునందున్న ముసల్మానులయొక్కయు, అంత్యజాతులయొక్కయు, విద్యాభివృద్ధి తగువిధముగనున్నదని సంస్థాన ప్రభుత్వమువారు సూచించియున్నారు. ముసల్మాను విద్యార్థుల నుండి సగము ఫీసు దీసికొనుటయేగాక వారిసంఖ్య హెచ్చుగనున్న పాఠశాలలలో వారికి కురాన్, అరబ్బీభాష చెప్పుటకుపాధ్యాయుడు నియమింపబడి యున్నాడు. కొన్నిచోట్ల ముసల్మానులకై ప్రత్యేక పాఠశాలలు గలవు. అలిప్పె (Alleppey) యందు ముసల్మానులకై ఒక ఉన్నత పాఠశాల స్థాపింపబడినది. అంత్యజులు అన్ని పాఠశాలలలో చేర్చుకొనబడుచున్నారు.

ఈ సంస్థానమునందు ప్రాథమికవిద్య ౧౯౨౦ సంవత్సరమునుండి ఉచితముగా చేయబడినది. కాని నిర్బంధ ప్రాథమికవిద్య అమలులోలేదు. సంస్థానముయొక్క జనసంఖ్యలో ప్రతిశతి ౫౫ గురు పాఠశాలకుపోగల ఈడువారున్నారు. వీరిలో ప్రతిశతి ౮౩ గురు విద్య నభ్యసించుచున్నారు. బాలికల సంఖ్యకూడ హెచ్చుచున్నది.

"రాజు"

ఏమియైన లక్షైనను విచారించుడు,

INQUIRE ANY MACHINERY & STORES!!

M. H. DINSHAW & CO.

APOLLO STREET BOMBAY

విఠలభాయి పటేలుగారి ఆరోగ్యము

రక్తార్శచే బాధపడుచున్నారు, ఏడుపౌనుల తూనిక తగ్గినది

పటేలుగారు అంబాల జైలుయందుండుట

పి. భగత్ రామ శుక్లగారు అక్టోబరు ౧౩ వ తేదిన విడుదలకాగానె పండిత సంతానంగారి పేర దిగువలేఖను వ్రాసిరి:—

మీరు పండిత నెహ్రూలను దర్శించుటకు మసూరీకిపోయెదరని పత్రికలవలన తెలిసినది. తాము బయలుదేరునప్పుడు నాకు తంతిద్వార తెలిపిన అంబాలజైలునందు విఠలభాయి పటేలుగారికి యేవిధముగనున్నది, తెలుపుటకై కుతూహల పడుచున్నాను. లాహోరునుండి వెలువడు దైనిక పత్రిక "ప్రతాప్" అను దానిలో "బెంగాలీ" అను పత్రికనుండి తీసుకొనివేసిన వ్యాసమును చూచితిని. అందు పటేలుగారు అంబాలా జెయిలులో ఆరోగ్యముగ నున్నారనియు ఇర్విన్ ప్రభువుగారు వారి ఎడ శ్రద్ధగైకొను చున్నారనియు ప్రకటింపబడినది. ఇది అబద్ధము, వారు అంబాల జెయిలుకు వచ్చినప్పటినుండి రక్తార్శరోగముచే బాధ పడుచున్నారు. వీరికీవ్యాధిపదిసంవత్సరములనుండియున్నది. వారి ఆహారముగురించినయేర్పాటు కడుహీనముగ నున్నది. వారికి వంటశాల యివ్వలేదు. ఆరంభములో వీరికి ఆసుపత్రిపాకశాల యిచ్చిరి. అది వీరు వప్పకొనక మందేలకిగి తీసికొనిరి. ఇట్లగుటచే వారు కొన్నిరోజుల పర్యంతరము లాలమనిచంద్ గారి గృహమునుండి ఆహారము తెప్పించుకొను యేర్పాట్లు చేసుకొనిరి. కాని ఆహారము వీరికి చేరకుండ చల్లబడుటచె నాపివేసిరి. వీరికి రెండు కొట్లులనిచ్చిరి కాని ఒకకొట్టువారె వాడుదురు అప్పుడు వీరికొక కొట్టుకలదు. అందే స్నానము జేయుదురు. వారి సామగ్రి అంతయు అందులోనె పెట్టుకొనెదరు. ఇప్పుడు ... అను వెలుపల వంటయేర్పాట్లు గావించియున్నారు.

పటేలుగారి ఆరోగ్యము క్షీణించుచున్నది. జైలుకువచ్చినపటినుండి యేడుపౌనుల తూనిక తగ్గినది. అంబాల వాతావరణమువారికి తగియుండలేదు. "ఏ" క్లాసు ఖైదీలకు వారమునకు రెండు పర్యాయములు స్నేహితులలో కలియుటకవకాశము గలదు. ఈ గురించిన్న హెచ్చు రాకూడదు. వీరు బంధువులలో జైలు పెద్ద గుమాస్తా ... వద్ద ... వలయును. అచ్చట కొన్నిమూల అల్మారీలు నొకిమూలకై ట్రంకులు మొదలైనవియుండును. పటేలుగారి తోను ఖైదీలు బొంబాయి, కలకత్తా, మద్రాసు మొదలైన స్థలములకు ఖైదీల కష్టములు వ్రాయనలవిగాదు. వారికి యేలేఖలనైనను చదువనిచ్చుటలేదు. గుజరాతునుండి వచ్చిన లేఖలనుకూడ చదువనిచ్చుటలేదు.

వారి కష్టముల గురించి యెంత వ్రాసినను తక్కువయే. వారిస్థితి విషాదకరముగనున్నది.

రౌండుటేబిల్ సభ

రౌండుటేబిల్ మహాసభ ౧౨ నవంబరునాడు జరుగనని ఇండియా ఆఫీసువారు ప్రకటించిరి. దీనిని ప్రారంభించుటకు చక్రవర్తి గారంగీకరించిరి.

బాణసంచా పేలుట

౩ గురు చనిపోయిరి. ౧౦ మంది గాయపడిరి

చార్మినారు

ఆజరు ౧౪ వ తేదినాటి పగలు ౨ గంటలకు చార్మినారునకు పాదక్షిణమునగల ౮ మడిగెలు అకస్మాత్తుగా అంటుకొనెను. విప్పచల్లార్పు యంత్రములు వెంటనే రప్పింపబడి అగ్ని నిరోధము గావింపబడెను. విచారణవలన హరిసింగుఅను పటాకీలమ్ము దుకాణముదారుయొద్ద ఒకహిందువు పదునాలుగు రూపాయిల పటాకులు కొని యొక తట్టయందుంచెననియు, తరువాత మరల నొక రూపాయి వెల్లిపాయ పటాకులాదుకాణమునందే కొనగ దుకాణదారు ఐదేసి లెక్కపెట్టి ఆగంపలో వేయుచుండగా అకస్మాత్తుగా పేలెననియు అదే మంటప్రక్కనున్న పటాకులలో పడెననియు, దీని వలననే ఈమడిగెలు కాలిపోయెననియు, ఈ హరిసింగు దుకాణముపై కూర్చొనియున్న యొకబాలుడీమంటవలన కాలి చనిపోయెననియు, అపుడు అచటనేయున్న భీకంసింగు, మహమ్మదుఖాన్, కమాల్ ... కాలుటచే ఉస్మానియా ఆస్పత్రికి చేర్చబడిరనియు తెలియుచున్నది

గాయములజెందిన నలుగురిలో భీకంసింగు ఈ గాయములకుండే రెండవదినము (ఆజరు ౧౫ వ తేదీ) చనిపోయెను. కారోనర్ సా॥ శవపరీక్ష జరిగినపిమ్మట శవదహనమున కనుజ్ఞ నొసగిరి.

అగ్ని తొందరగా చల్లారకపోవుటచే ౮ మడిగెలు కాలిపోయెను. ఇందుచే మడిగలయొక్కయు నాటిలోనున్న వస్తువులయొక్కయు నష్టము ౩౦ వేలకు ఎక్కువగానయ్యెను.

గోలు బంగ్లా

ఆజరు ౧౭ వ తేదినాటిరాత్రి సుమారు ౨ గంటలకు గోలుబంగ్లావద్ద షంకర్‌షీర్ కట్టినిమ్మదుగల మహమ్మదు అఫ్జల్ సా॥ దుకాణములో అగ్నిప్రమాదము గలిగెను. పోలీసువారు దుకాణము వద్దకువచ్చి చూడగా ఇద్దరుకాలిపడియుండిరి ఒకడు కాలుచుండెను. ఈతని పేరు మస్తయ్య. మస్తయ్య పోలీసువారితో తారామడబు ... యాదుచేయుచుండగా లక్ష్మరుబీడీయంటుపెట్టెననియు, అగ్గిపుల్ల పటాసులలో పడియుండవచ్చుననియు, దీని వలననే అగ్ని ప్రమాదము గలిగెననియు చెప్పెను. ఈ ముగ్గురిని ఉస్మానియా ఆసుపత్రికి ... నిపోయిరి. అచటనే మస్తయ్య చనిపోయెను.

ఇపుడు పోలీసువారు దుకాణదారుపైన లైసెన్సులేక పటాసులు ... చేసినని నేరమ్ముపై చర్యగైకొనుచున్నారు. దుకాణదారుడు ... గలడు.

గూఖూతొప్పురము

అచటనిట్టిప్రమాదమే ఆజరు ౧౯ వ తేదినాడు జరిగెను. ఇది తిమలపాకుల దుకాణమైనను ఇందు టపాకాయలు యుండెను. ఇవి అకస్మాత్తుగా అంటుకొనెను. ఇద్దరు మనుష్యులు కాలిరి. రు ౭౫ నష్టము వాటిల్లెను. అగ్నిచల్లార్పు యంత్రములు తొందరగా వచ్చుటచే ప్రక్కదుకాణములు కాలలేదు.

(ఎచ్; ఎల్. ఎక్.)

వివిధవార్తలు

చెన్నపురి హైకోర్టు న్యాయమూర్తి

అగిల్ బర్టు స్టోనుగారు మద్రాసు ఉన్నత న్యాయస్థానమందు న్యాయమూర్తిగ నియమించబడిరి.

వర్తకుల నిశ్చయము

బొంబాయి నగరమున దేశీయ వస్త్రవ్యాపార సంఘ సమావేశము జరిగెను. దాదాపు మూడు వందల సభ్యులు సభయందు పాల్గొనిరి. అక్టోబరు 13 వ తేది నాటి తీర్మానముల తదుపరిన్ క్రింద తీర్మానములామోదింపబడెను:—

ఈ సభవారు అక్టోబరు 13 వ తేదినాటి తీర్మానమును రద్దుచేయుచు హరతాళము యథాక్రమముగ నడువవలయునని తీర్మానించుచున్నారు.

పై తీర్మానమునకు తోడుగ ఈ సంఘమున చేరియున్న యే సభ్యుడైనను విదేశ వస్త్రములకై ఆర్డరు యివ్వకూడదు. ఎవ్వరైన విదేశ వస్త్రముల క్రయ విక్రయములు చేసిన యెడల ఈ తీర్మానము ప్రకారము రు ౧౦౧ జుర్మానచెల్లించవలయును. ఇట్టి యంశములను తెలిపినవారికి ప్రతి శతి రు ౫౦ లు ఇవ్వబడును.

౩. హరతాళముగురించి సరియైన యేర్పాట్లుచేయుట కొరక సంఘము నేర్పరచనైనది.

౪. పై తీర్మానముల ప్రకారము న్యాయసేజంగు కమిటి అవసరమైన యెడల సమావేశమగును.

మోతీలాల్ నెహ్రూగారి ఆరోగ్యము

డాక్టరు జీవరాజ మెహతా డాక్టరు ఎమ్. అ... భయులు పండిత మోతీలాలుగారిని పరీక్షించిరి. వీరు చాల బడలికగ నున్నారట. దీనికి కారణము మసూరీనుండిఅలహాబాదకు మారప్రయాణము చేయుటయే యనియు, వీరి పుత్రులగు జవాహర్‌లాల్ నెహ్రూగారిని అని వీరితో కలువకముందే అరెస్టు చేయుబడయనియు తెలిపిరి.

మసూరిలోయున్న కాలమున యేడుపౌండ్ల తూనిక తగ్గినది. వీరికి హృదోగమును బలహీనతను, కలదు. సంపూర్ణముగ విశ్రాంతి గైకొనుటకై వీరికి డాక్టర్లు సలహా నిచ్చిరి.

రవీంద్ర కవీంద్రుడు

డా॥ రవీంద్రనాధ టాగూరుగారు అమెరికాలో అనారోగ్యముగ నున్నారు. వారిని డా॥ హెచ్. ఎమ్. మార్ఫిన్‌గారు పరీక్షించిరి. విశ్రాంతి గైకొనుటకు సలహా నిచ్చియున్నారు. ఆరోగ్యము కలిగిన వెంటనే వీరు భారతదేశమునకు రాగలరు.

గాంధిటోపి నిషేధము

మహమూదాబాదు మహారాజాగారి ... సుమారులు మసూరియందు గల హోటల్‌లో దిగియుండిరి. వీరు గాంధీ టోపీలు ధరించియుండుటచే హోటల్ అధికారి వారిని గాంధి టోపి ... లో కూడదని చెప్పెను

దేశాయిగారి విడుదల

మహాత్మునికార్యదర్శులగు మహాదేవ దేశాయిగారు విడుదల గావింపబడిరి.

కాంగ్రెసు తాత్కాలికాధ్యక్షులు

పండిత జవాహరిలాలు నెహ్రూగారు విఠ్ఠలభాయి పటేలుగారిని నియమించిరి, వారు విడుదలకావలసినవెంటనే ... మోతీలాలుగారికి ... నగరి ... నియమించిరి.

వైమానికమంత్రి

ఆమల్ స్త్రీప్రభువుగారిని చనిపోయిన వైమానికమంత్రు లగు థామ్సన్‌గారి స్థానమున నియమించుటకు సార్వజౌను అంగీకరించియున్నారు. ఈనూతనమంత్రిగారు ౧౯౨౨-సం॥ రమున న్యాయవాదవృత్తిలో ప్రవేశించిరి. వీరికిప్పుడు ౭౦ సం॥ల ప్రాయముగలదు.

ఇండియా ప్రభుత్వవిధానమును ఖండించుట

ఫెన్నరుబ్రాక్వేగారు వార్వే, రష్యా సోషలిస్టులుతప్ప ఇతరదేశములవారందరితో తాముకలసినవియు వారందరు కార్మికప్రభుత్వమువారు భారతదేశముపట్ల అవలంబించుచున్న విధానమును ఖండించుచున్నారనియు, తెలిపిరి.

ఆస్ట్రేలియా సోషియలిస్టులగు ఒట్టోబౌరుగారు భారతదేశముపట్ల కార్మికప్రభుత్వము అవలంబించిన పద్ధతులను ఖండించుచున్నామని, బ్రాక్వేగారితో తెలిపిరి. ప్రభుత్వమువారు భారతీయుల స్వాతంత్ర్యాశయముల గుర్తించి రాజకీయఖైదీలనందరిని తక్షణమే విడుదలజేయవలయుననియు నిర్బంధ విధానమునంతను అంతరింపజేయవలయుననియు పోలండు దేశపు సోషియలిస్టులు తమ కార్య నిర్వాహక సంఘమువారిని తీవ్రమగావించుటకు బలవంత పెట్టుచున్నారనియు బ్రాక్వేగారనుడివిరి.

ఫ్రెంచు అమెరికా నాయకులుకూడ భారతదేశముపట్ల సామ్రాజ్యపు ప్రభుత్వవిధానమును ఖండించిరి

భారతదేశమందు జరుగుచున్న విజయసంఘటనలను అధికారపక్షపు పత్రికలు దాచిపెట్టుచున్నవనియు, నిజ పరిస్థితు లనుకొనుటకై లిబరలు, తదితరపత్రికల జాగ్రత్తపడి యున్నవనియు కార్మికపక్షమువారు తెలుపుచున్నారు

౫ కోట్ల విదేశవస్త్రములు మూలపడుట

బొంబాయిరాష్ట్రీయ కాంగ్రెసుసంఘమునందు ఒక లక్ష సభ్యులు ౭౫౦ మంది స్వచ్ఛంద సేవకులును గలరు. వివిధ వ్యాపారులందరును కాంగ్రెసుకు సహాయము చేయుచున్నారు సత్యాగ్రహోద్యమ మారంభమునుండి ఇంతవరకు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు బ్రిటిషు వస్త్రములకు ఒక కోటి పదిలక్షల సొంతప్రచారము గావించిరి ఇప్పుడు ౫ కోట్ల విదేశవస్త్రములు మూలపడియున్నవి బొంబాయి నగరమునొక్క సంవత్సరమునందు ౨ లక్షలు లోటువచ్చినది. ౨౫౦౦ మంది నిర్బంధింపబడిరి. మూడువేలమందిపైన లాఠీప్రయోగింపబడెను విదేశవస్త్రముల పికెటింగునందు ఒక వేయి ఆరు వందలమందికి శిక్షవిధింపబడినది.

కాంగ్రెసుసభ్యులసంఖ్య ౨౦ వేలనుండి ౨ లక్షల వరకు హెచ్చినది వలంటీరులసంఖ్య ఏబదినుండి ఏడు వేల ఆయిదువందలవరకు వచ్చినది ఇంతవరకు రెండువేల ఏడునూరుమంది శిక్షననుభవించిరి మూడువేలమంది గాయపడిరి.

భారతీయులు లంచగొండులా!

అన్నమీద బార్ క్లేటుగారు మాన్చెస్టరుకిచేరి వీక్ల్లీ మెయిలుపత్రికకు విశేషరీతిగా శాండుకేయిల్ సమస్య నొందించుచు "మేము (ఆంగ్లేయులు) భారతదేశము విడువ వలయునా??" యనువ్యాసములను వ్రాయుచున్నారు ఇందు ప్రథమవ్యాసమున నిట్లువ్రాసిరి.—

"బ్రాహ్మణులు వెన్నగారిని పశపరుచుకొనిరి. ప్రాచ్యదేశీయులగు భారతీయులు మొదట్నుండి దాస్యము పై మనస్సుంచియుండుదురు. ఎన్నో శతాబ్దములనుండియు భారతీయులు లంచగొండులై జీవితము గడుపుకొనుచు వచ్చుచున్నారు ఒకవేళ ఆంగ్లేయుల రాజ్యాధికారము నశించినచో ఏవిధముగ జరుగుచున్నదో ఇక ముందు దేశము మహాసభ యొక్క న్యాయమున ఎటుల జరగునో ముందే తెలియగలదు.

ఈ వ్యాసములను ఆనాటి వారాపత్రికయందు చదవవలసియున్నది. దినదినగూర్చి శ్రీ బ్రెయిన్ లేఖరితో సంప్రోగారు ఇంగ్లాండు పార్ క్లేటు రాజ ప్రతినిధిగను, ఓస్వాల్డ్ బ్రోడిక్ కార్యనిర్వాహక సభ్యులనుగా నియమించినచో భారతదేశము తొందరగా నివృత్తియగునని నుడివిరి.

భారత దేశములో దీపావళి పండుగ

కాంగ్రెసు సందేశము ... మాయి. కలకత్తా నాగపూరు మున్నగు పట్టణములలో దీపావళి పండుగ రోజున దీపములు వెలిగించలేదు బాలస్య... కొందరు లక్ష్మీపూజ మాత్రము చేయబడినది

ఇదే విధముగ కేటాలులో కూడ జరుగుచు డి ని

స్థానిక వార్తలు

ఔరంగాబాదు గురుద్వార తగాదా

ఔరంగాబాదు ఉస్మాన్‌పూరాలో జమేదారు కేసరిసింగు అనునతని గృహమున్నది. కర్తారు సింగును మెహరుసింగును ఉభయ సోదరులుకలిసి ఆగృహము బాడుగకు తీసుకొని పిండివిసిరు గిర్నిపెట్టిరి. నవాబు బహాద్ జంగు సూబెదారుగారి కాలమున యాగిర్ని ఫరహాత్ మంజిలునకు సమీపమున నుండుటచే తీసివేయించ బడెను. కొంతకాలము వరకు నిది ఖాళీగానే యుండెనట. తదుపరి సిక్కులు మరమ్మతుచేసి గ్రంథ సాహెబును పెట్టిరట. అందుచే యదిగురుద్వారరూపము దాల్చినదట. ఇదిచూచి మహమ్మదీయులు మస్జిదుకు ౭౦ లేక ౭౦ అడుగులపైన యున్నదనియు, ఇచ్చట దీనిని గురుద్వారముచేయుట వీలులేదనియు, ఇదియుండుటచే శాంతిభగ్న ఘంటాశంఖ నాదములు మోగుననియు దీనివలన వారి ప్రార్థనలో ఆటంకముకలుగుననియు, ౧౩౩౯ ఫ. ఇస్ఫందియార్ ౨ వ తేదిన ప్రభుత్వమువారి వద్ద దరఖాస్తు పెట్టుకొనిరి. దీనిపైన తహశీలు మొదలుకొని సూబెదారీపర్యంతము విచారణ జరిగియున్నను మతశాఖఆలోచనకు వచ్చినట్లు తెలియుచున్నది.

(హైదరాబాదు న్యూస్ సర్విస్)

హిందీ పరీక్షలు

మద్రాసు దక్షిణ భారత హిందీ ప్రచారక సభయొక్క హిందీ పరీక్షలలో హైదరాబాద ధూల్ పేట శిక్షణ ప్రసారక మండలి పక్షమున దత్తాత్రేయరావు కులకర్ణి, మనోహర విఠాదు పోహానీ రుకర్, దిగంబరరావు నాగాపూరుకర్‌లుమధ్యమ తరగతిలోను, నారాయణరావు సుం", చమ్మా షాహానగరీలు ప్రథమ తరగతిలోను కృతార్థులైరి.

నోటు:—పరీక్షలందు అభ్యర్థులుగా చేరగోరు వారు నవంబరు మాసాంతమువరకు ప్రవేశరుసుముతో సహా దిగువస్థలమునకు దరఖాస్తు పంపవలయును.

పోహానెరుకరు శిక్షక ప్రసాదక మండలి
బీబీదాసు మఠము
ధూల్‌పేట హైదరాబాద (దక్షిణ)

గంపలగూడెము రాజాగారు

గంపలగూడెము రాజాగారు రిచట్టికి బుధవారము మెయిలులోవచ్చి గురువారము మెయిలులో బొంబాయికి పోయిరి. (ఎచ్.ఎన్)

నీటి గొట్టములు

మలక్‌పేట మున్నగు వీధులలో పాతనీటి గొట్టములు తీసి క్రొత్తవి పెట్టుటకుగాను ౪౫ వేల రూపాయి లంగీకరింపబడినవి.

రోడ్లు

నగరాభివృద్ధి సంఘ కార్యదర్శిగారు రోడ్లు నిర్మించుటకు మూడు లక్షల రూపాయిలు మంజూరు చేయుటకై విన్నవించుకొనిరని తెలియుచున్నది.

తహసీల్దారుల మార్పులు

నల్లగొండ తహసీల్దారులగు అమీరు అహమదుసా॥ నల్లగొండ డివిజన్ ఆఫీసరులుగను, సిరాజుహుసేన్ సా॥ కల్వకుర్తినుండి నల్లగొండకును మార్చబడిరి.

ఆంధ్రరోవర్సు వార్షికోత్సవము

ఆంధ్రరోవర్సు ద్వితీయ వార్షికోత్సవము రేపు రెడ్డిహాస్టలు హాలునందు సాయంత్రము ౫½ గంటలకు నవాబు మిర్జాయార్‌జంగ్ బహాదురు యాజమాన్యమున జరుగును. ప్రొఫెసరు వీరభద్రుడుగారు "ఉపనిషద్యాం వేదాంతము" గూర్చి యుపన్యసించెదరు. (ఎచ్. ఎన్.)

వ్యాయామపాఠశాల

మహారాజా బహాదురువ్యాయామ పాఠశాలను స్థాపించుటకై ఆజ్ఞప్రసాదించిరి. ఈసంవత్సరము లోపలనే వ్యాయామ శాఖాధ్యక్షులగు వెబ్బరుగారి యాజమాన్యమున పాఠశాలనెలకొల్పబడును. ఈపాఠశాల ఒకసంవత్సరముకొరకే ఇప్పుడుఅంగీకరింపబడినది.

ఉదయము కచ్చేరీలు

నాలుగుజాతుల క్రికెటు పందెమువలన నేటినుండి ౧౦ రోజులవరకు అన్నిపాఠశాలలను కళాశాలలను కొన్ని ప్రభుత్వ కార్యాలయములను, ఉదయము తెరువబడును.

స్వదేశీలీగ్ కార్యాలయము

కార్యాలయముగోల్డన్ త్రెష్‌హోల్డునుండి మార్చబడలేదని శ్రీయుతగాడేపల్లి జగన్నాథంరావుగారు తెలుపుచున్నారు.

మహారాజా బహాదురు పర్యటనము

మహారాజా సర్ కృష్ణప్రసాద్ బహాదుర్ బుధవారమునాడు మహబూబు నగరమునకు బయలుదేరిరి.

స్వదేశీలీగ్ సభ

బుధవారము సాయంకాలము౫-౩౦నుండి౭-౩౦ వరకు రెసిడెన్సీ బజారులోని కందస్వామితోటలో మిస్ పద్మజానాయుడు గారిఅధ్యక్షతక్రింద సభ జరిగెను. మిస్టర్ శ్రీనివాస వర్మ బొంగ్లా గారు ఫజల్ నివామాన్ నుపన్యసించిరి.

హుసేన్‌సాగరములో నావ

మీర్ ఆలం చెరువులో నొక పడవ చాలరోజుల నుండి బడియుండెను. సార్ నిజామత్‌జంగుబహదూరుగారు దు౧౫౦ కొనిరి దానిని బాగుచేయించి హుసేన్‌సాగరములో పడవేయించిరి [illegible]

ఝట్కామాంస నిర్బంధము

మహమ్మదీయులు చూపినందున నిర్బంధము ఝట్కామాంసము గుర్రముమును ఝట్కాపద్ధతిలో కొట్టుమందిరు నిషేధింపబడెను. జంతుహింసా నివారకశాసనచట్టముపై పరిశీలనచేయబడెను. [ఎచ్. ఎన్]

నైగురిపోర్టు

అజారు ౧౫ వ తేదిన మూర్చాబజారులో ౨ మరణించిరి. యాఖూతుపుర ... పురములో ఒక్కొక్కరు వ్యాధిగ్రస్తులైయుండిరి. పురానిహవేలి, దారుల్‌షిఫాలో ఒక్కొక్కరుమరణించెను మొత్తముపై ౨ వ్యాధిగ్రస్తులైరి. ఇద్దరు మరణించిరి వ్యాధి ఆరంభమయినప్పటినుండి ౧౪౨ గురు వ్యాధిగ్రస్తులైరి. ... గురు మరణించిరి ఆసుపత్రులలో చేరినవారు ౧౧౫౦ మంది ... టీకాలు వేయబడిరి

ఆంధ్రసోదరీసమాజము

ఈ సమాజమువారిచే దీపావళిసందర్భమున నిన్న సాయంత్రము ౩ గంటలకు ... ఇప్పగుంట వెంకమాంబగారి యాజమాన్యమున సభజరిగెను. బాలికలుకొందరు దీపావళిగూర్చి చిన్నపన్యాసములనిచ్చిరి. భగవద్గీతగూర్చి గంభీరోపన్యాసమొసంగిరి. [ఎచ్. ఎన్]

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము.

సోమవారము సాయంకాలము ౬ గంటలకు రెసిడెన్సీబజారులోని నిలయపు మందిరమున గుంటూరు శ్రీ సనాతన ధర్మమండలి అధ్యక్షులగు పండితఇప్పగుంట వెంకమాంబగారు గీతాసందేశమును గురించి ఉపన్యసించెదరు.

దేశభక్త ధర్మవీర వామన రామచంద్ర నాయక జాగీర్దారుగారు అధ్యక్షతవహించెదరు.

అందరు విచ్చేయ ప్రార్థితులు స్త్రీలకు ప్రత్యేకస్థలము.

ఆదిరాజు వీరభద్రరావు.

కారదర్శిదర్శి

ప్రాచీనవస్తు ప్రదర్శనము

పురోద్యానవనములో క్రొత్తగానిర్మింపబడిన ప్రాచీనవస్తు ప్రదర్శనశాలను మహారాజవశయోహించి విజాం ప్రభుగారు నవంబరు ౧౪ వ తే నాడు తెరచెదరు.

ఎచ్. ఎన్. ఎస్.

గోలకొండ ముద్రాక్షరశాల

పలురకముల అచ్చుపనులు ఇక్కడ ప్రింటింగు

రూలింగు బైండింగు

గ్రంథములు	ఫారములు
రసీదుబుక్కులు	నోటీసులు శుభలేఖలు
మోటారు టిక్కెట్లు	లేబల్సు హాండ్బిల్సు
సినిమా టిక్కెట్లు	విజిటింగ్ కార్డులు
సమాచారా ఫారములు	ప్రామిసరీనోట్లు

తెలుగు ఇంగ్లీషు

అందముగు క్రొత్త టైపుతో ముద్రణము చేయబడును అచ్చుతప్పులు లేకుండా సరిచూచి నియమిత కాలమునకు తయారుచేసి యివ్వబడును ముఖ్యముగా పనులు శ్రద్ధతో చేయబడును న్యాయమైనధరలు

మేనేజరు
గోలకొండ పత్రిక
త్రూపుబజారు హైదరాబాదు

[illegible]

కల్హారా [illegible] ప్రింపబడి, [illegible]

[illegible]

[illegible]

కార్ఖాన జీ. [illegible] తిలనాత్

Zerda Tilanath [illegible]

[illegible] [illegible] [illegible] 938

[illegible]

[illegible]

[illegible] సెన్సి కోర్టులో

తెరువబడినది

అన్నివిధములైన బ్యాంకు వ్యాపారము జరుపబడును

[illegible] శాస్త్రి, ఎమ్. ఏ. — ఎస్. ఎమ్. ఎల్ విజయం,

సెక్రటరీ — ఏజెంటు.

మీ గ్రామములో

[illegible]

[illegible]

[illegible]

వెంటనే

[illegible]

[illegible] గోపాలాచార్యులవారి

[illegible]

[illegible]

హై[illegible]ది పాన

([illegible])

[illegible]

[illegible]

రూ. 1 కు 1-2-0 మాత్రమే

[illegible]

151, గోవిందప్ప నాయకవీధి

[illegible] 287, మద్రాసు.

[illegible]

[illegible]

[illegible] హైదరాబాదు

[illegible] మోటారు [illegible] లభించును

కరీం మోటారు బాక్సు

[illegible] హైదరాబాదు స్టేషన్ రోడు

ఈ శిగరెట్లను అన్ని చోట్లను ...
వానిదెబ్బా శిగరెట్లు
BEARS' HONEYDEW CIGARETTES
TRADE MARK
NONE GENUINE UNLESS SIGNED
మూండు అణాలు

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౪-౦
౨ సంఘోద్ధరణము	౦-౮-౦
౩ పంచముల చరిత్ర	౦-౪-౦
౪. భారతీయ స్త్రీ ధర్మములు	౦-౪-౦

ఈ నాలుగు గ్రంధములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జీడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

క్లాసుకుబాలియ్యాతులు నూటికి రు 3 లు,

గోలకొండ బుక్ డిపో

౧౯౦౮, తూపుబజారు హైద్రాబాదు (దక్కన్)

శాకాహార సుదర్శన హోటలు

(Sudershan Hotel)

అఫ్జల్ గంజు హైద్రాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన ఆఫీసులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెట్టులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తి	గౌలిగూడ
2 నా. గౌరీశంకరవర్మ	రెసిడెన్సీబజారు
3 కాళిదాసు బి పురోహిత్	,,
4 డి. యూ. మొహాలా ఛత్తరు మసీదు ఎదుట	గౌలిగూడ
5 ధర్మయ్యాచారిగారు భువనగిరి	

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టు ఖర్చులు ౫ అణాలు

ఎల్ల చోట్లయందును దొరకును

K. T. DONGRE & Co.
GIRIGAUM, BOMBAY



అమృతాంజనము

తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, పక్షవాతము, బెణుకులు, తీపులు, వాపులును గోలకొండకు వజ్రాయుధము.

అమృతాంజనము డిపో

మద్రాసు బొంబాయి

గోలకొండ పత్రిక

తూపు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు. ౭-౦-౦
అర్ధ ,,	౩-౧౨-౦
విడి పత్రిక	౦-౧-౪

Print d and Published by G. Ramakrishna Red i at Golkonda PowerPress, Hyderabad, Dn Editor K. Balakrishna Reddy.